గోవుల పెంపకంతో సాగుకు లాభం

గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు మహేశ్ అగర్వాల్

బంధన్‌పల్లిలో లేగదూడలను పంపిణీ చేస్తున్న మహేశ్ అగర్వాల్

రాయపర్తి, అక్టోబర్ 17 : రైతు కుటుంబాలు గోవుల పెంపకాన్ని అలవర్చుకుంటే పంటల సాగు లాభదాయకంగా ఉంటుందని గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు మహేశ్ అగర్వాల్ తెలిపారు. శ్రీ బాలాజీ గోశాల నేతృత్వంలో మంగళవారం మండలంలోని బంధన్‌పల్లి గ్రామంలోని 10నిరుపేద రైతు కుటుంబాలకు రెండేసి లేగ దూడల చొప్పున 20లేగ దూడలను గ్రామ సర్పంచ్ భూక్యా దీప్లానాయక్‌తో కలిసి ఆయన పంపిణీ చేశారు. అనంతరం మహేశ్ అగర్వాల్ మాట్లాడుతూ గో మూత్రం, పేడ, విసర్జితాలను ఎరువుగా పంటల సాగులో వినియోగిస్తే పంట దిగుబడి గణనీయంగా పెరుగడంతోపాటు పెట్టుబడి ఖర్చులు తగ్గుతాయన్నారు. ప్రతీ రైతు గోవులను తప్పని సరిగా పెంచుకోవాల్సిందిగా ఆయన కోరారు. కార్యక్రమంలో తెలంగాణ గోశాల ఫెడరేషన్ కార్యాలయ సూపరింటెండెంట్ దుర్గం రోజా, శ్రీబాలాజీ గోశాల అధ్యక్షుడు లావుడ్యా రాజేశ్‌నాయక్, లావుడ్యా రవీందర్‌నాయక్, దేవ్యా పాల్గొన్నారు.

కార్యకర్తల మరణాలు బాధిస్తున్నాయి

- బాధిత కుటుంబాలను ఆదుకుంటా
- మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

రామ్మూర్తి పాడె మోస్తున్న మంత్రి దయాకర్‌రావు

రాయపర్తి, అక్టోబర్ 17 : తనకు రాజకీయంగా ఆయువు పట్టుగా ఉంటున్న రాయపర్తి మండలంలో ఇటీవలి కాలంలో పలు కారణాలతో నేతలు, కార్యకర్తలు, తన అభిమానులు మృత్యువాత పడుతున్నారని, వారి మరణ వార్తలు తన హృదయాన్ని తీవ్రంగా కలచి వేస్తున్నాయని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖామాత్యులు ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం మండలంలోని సన్నూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ కార్యకర్త, గ్రామ వార్డు మాజీ సభ్యుడు కోల రామ్మూర్తిగౌడ్ తీవ్ర అనారోగ్య సమస్యతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మంత్రి ఎర్రబెల్లి మృతుడి నివాసానికి చేరుకుని రామ్మూర్తి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులార్పించారు. అంతిమ యాత్రలో పాడె మోశారు. మృతుడి తండ్రి, కుమారుడు, కుటుంబ సభ్యులను ఓదార్చే క్రమంలో తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. అనంతరం మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ తన 40ఏళ్ల రాజకీయ జీవితంలో రాయపర్తి మండలానికి ప్రత్యేక స్థానం ఉన్నదన్నారు. పార్టీ సీనియర్ కార్యకర్తగా, క్రమశిక్షణ కలిగిన రామ్మూర్తి అకాల మరణం కుటుంబం తోపాటు గ్రామానికి, బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి వెంట గ్రామ సర్పంచ్ నలమాస సారయ్య, బీఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల నాయకులు గూబ అశోక్‌కుమార్, పయ్యావుల కొమురుమల్లు, దీకొండ సంపత్, బొమ్మెర అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

గట్ల శ్రీలక్ష్మి కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఉషాదయాకర్‌రావు

బాధితులకు బీఆర్ఎస్ నేతల పరామర్శ

రాయపర్తి, అక్టోబర్ 17 : మండలంలోని మైలారం గ్రామానికి చెందిన గట్ల వెంకటేశ్వర్లు సతీమణి గట్ల శ్రీలక్ష్మి ఇటీవల వృద్ధాప్యం, అనారోగ్య సమస్యలతో మృతి చెందారు. బాధిత కుటుంబాన్ని మంగళవారం ఎర్రబెల్లి దయాకర్‌రావు చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు పరామర్శించారు. మృతురాలి కుటుంబ సభ్యులు గట్ల వెంకటేశ్వర్లు, గట్ల సదానందం, సంపత్, రామగిరి కుమార్‌లను ఓదార్చారు. శ్రీలక్ష్మి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్న ఆమె బాధిత కుటుంబానికి అండగా ఉంటామన్నారు. అనంతరం ఆర్థిక సాయం అందజేశారు. ఆమె వెంట బీఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, గ్రామ బీఆర్ఎస్ నాయకులు ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, గూడెల్లి వెంకన్న, మునావత్ వెంకన్న, పరుపాటి రవీందర్‌రెడ్డి, గబ్బెట బాబు, గుగులోత్ జాజునాయక్, చందు సతీశ్‌కుమార్, చెన్నంగి పాల్గొన్నారు.

గ్రామాల్లో గోపాల్‌రావు పరామర్శ..

మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ మండల ఎన్నికల ఇన్‌చార్జి గుడిపూడి గోపాల్‌రావు పర్యటించారు. మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ కార్యకర్త మల్యాల సోమయ్య తండ్రి మల్యాల వెంకటాద్రి వృద్ధాప్యం, అనారోగ్య సమస్యలతో మంగళవారం మృతి చెందగా మృతదేహం వద్ద నివాళులర్పించారు. కాట్రపల్లి గ్రామ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మహ్మద్ అన్వర్ ఇల్లు విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో దగ్ధమైన విషయం తెలుసుకుని బాధిత కుటుంబ సభ్యులను గోపాల్‌రావు పరామర్శించారు. ఆయన వెంట రాయపర్తి గ్రామ సర్పంచ్ గారె నర్సయ్య, మండల నాయకులు మహ్మద్ అక్బర్, జాజునాయక్, గుడ్ల గుర్నాథం, మల్యాల రమేశ్, ముద్రబోయిన సుధాకర్, మండల శ్రీధర్, మహ్మద్ ఎర్ర యాకూబ్, చెన్నబోయిన యాకయ్య తదితరులున్నారు.

'అభివృద్ధి చేసే నాయకుడిని గెలిపించాలి'

అనంతసాగర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

హసన్‌పర్తి, అక్టోబర్ 17 : నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడే నాయకుడిని గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. మండలంలోని మడిపల్లి, అనంతసాగర్‌లో వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్ గెలుపుకోసం బీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు బండి రజనీకుమార్ ఆధ్వర్యంలో మంగళవారం నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రజనీకుమార్ మాట్లాడుతూ నిత్యం ప్రజల మధ్యనే ఉండి వారి కష్టసుఖాల్లో పాలుపంచుకొని, నియోజకవర్గంలోని ప్రతి వార్డును అభివృద్ధి చేసే నాయకుడిని గెలిపించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ సునీత, జడ్పీటీసీ సునీత, వైస్ ఎంపీపీ బండ రత్నాకర్ రెడ్డి, పాక్స్ చైర్మన్ జక్కు రమేశ్‌గౌడ్, సర్పంచ్ బండా అమితాజీవన్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు మేక భగవాన్‌రెడ్డి, ఎంపీటీసీ ఇంద్రయ్య, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బుర్ర రాజు, తంగెళ్లపల్లి సురేశ్, ఉపసర్పంచ్ రంజిత్, మాజీ ఎంపీటీసీ గడ్డం కిషన్, సత్యపాల్‌రెడ్డి, కొండపాక రఘు, సాగర్, అశోక్, రాజు, సుధాకర్‌రెడ్డి, సంజీవ్‌రెడ్డి, సంపత్, రవి పాల్గొన్నారు.

'అరూరి'కి బీ ఫాం ఇవ్వడంపై సంబురాలు

ముచ్చర్లలో మిఠాయిలు పంచుతున్న బీఆర్ఎస్ నాయకులు

హసన్‌పర్తి, అక్టోబర్ 17 : సీఎం కేసీఆర్ వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్‌కు హైదరాబాద్‌లో సోమవారం సాయంత్రం బీ ఫాం ఇవ్వడంపై హర్షం వ్యక్తం చేస్తూ గ్రేటర్ ఒకటో డివిజన్ ముచ్చర్లలో మంగళవారం బీఆర్ఎస్ జిల్లా నాయకులు చల్లా వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో పటాకులు పేల్చి మిఠాయిలు పంచారు. వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ నిత్యం ప్రజలకోసం పనిచేసే నాయకుడు ఎమ్మెల్యే రమేశ్‌కు మూడోసారి బీ ఫాం ఇవ్వడంపై సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అరూరి రమేశ్ భారీ మేజార్టీతో గెలిచి హ్యాట్రిక్ సాధిస్తాడని ధీమా వ్యక్తం చేశారు. చల్లా వెంట బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు సూర ప్రమోద్‌కుమార్, వీరస్వామి, శ్రీధర్, రాజేశ్, రాజేందర్, రాణి, అనిల్, శ్రీరాం, రమేశ్ ఉన్నారు.

పోలింగ్ కేంద్రాలను సందర్శించిన పోలీస్ అధికారులు

రాయపర్తి, అక్టోబర్ 17 : జిల్లా పోలింగ్, ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు మండలంలోని పలు గ్రామాల్లో వర్ధన్నపేట ఏసీపీ రఘుచందర్ ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు మంగళవారం పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. వర్ధన్నపేట ఏసీపీ రఘుచందర్, సీఐ శ్రీనివాస్, ఎస్సై దేశిని విజయ్‌కుమార్‌ల బృందం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలు, మండలంలోని రాగన్నగూడెం గ్రామంలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల, గ్రామ పంచాయతీ భవనంలో ఏర్పాటు చేయనున్న పోలింగ్ కేంద్రాలను సందర్శించి పలు సూచనలు చేశారు. ఓటర్లకు ఇబ్బందులు కలుగకుండా సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది కత్తుల శ్రీనివాస్, మహ్మద్ రఫీ, లక్ష్మణ్ తదితరులున్నారు.

డీజే నిర్వాహకుల బైండోవర్

రాయపర్తి, అక్టోబర్ 17 : మండలంలోని 40గ్రామాల డీజేల యాజమాన్యాలు, సౌండ్ సెంటర్ల నిర్వాహకులను మంగళవారం స్థానిక ఎస్సై దేశిని విజయ్‌కుమార్ అదుపులోకి తీసుకున్నారు. పోలీస్ స్టేషన్‌లో ఎస్సై విజయ్‌కుమార్, ఎన్నికల కోడ్, ఎన్నికల ప్రవర్తనా నియమావళి, 144సెక్షన్‌ల అమలుపై వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. అనంతరం తహసీల్దార్ ముల్కనూరి శ్రీనివాస్ ఎదుట బైండోవర్ చేసి రూ.లక్ష ధరావత్ జామీనుపై విడుదల చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ధరావత్ సూర్యానాయక్, గిర్దావర్ కొయ్యడ చంద్రమోహన్, ఏఎస్సై పళ్లంకొండ సదానందం, గరికపాటి సురేశ్ రావు, మహ్మద్ రఫీ, కత్తుల శ్రీనివాస్, లక్ష్మణ్, పల్లం రాజు పాల్గొన్నారు.

'చంద్ర ఘంటా' అలంకరణలో భ్రమరాంబికాదేవి

ఐనవోలు, అక్టోంబర్ 16 : ఐనవోలు మల్లికార్జున స్వామి దేవాలయంలోని ఉపదేవాలయమైన శ్రీ భ్రమరాంబికాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఆమ్మవారు 'చంద్ర ఘంటా' అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉపప్రధాన అర్చకుడు పాతర్లపాటి రవీందర్ ఆధ్వర్యంలో ఉదయం నుంచే ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అర్చకులు పాతర్లపాటి శ్రీనివాస్‌శర్మ, ఐనవోలు మధుకర్‌శర్మ, వేదపండితులు గట్టు పురుషోత్తంశర్మ, విక్రాంత్ వినాయక్ జ్యోషి, అర్చకులు భా నుప్రసాద్‌శర్మ, దేవేందర్ పాల్గొన్నారు.

వర్ధంతి సభలో మాట్లాడుతున్న గాదగోని రవి

ఘనంగా కామ్రేడ్ ఓంకార్ వర్ధంతి

గీసుగొండ, అక్టోబర్ 17 : మండలంలోని మచ్చాపురం శివారులోని స్తూపం వద్ద మాజీ ఎమ్మెల్యే, కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ 15వ వర్ధంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎంసీపీఐయూ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాయుధ పోరాటయోధుడు ఓంకార్ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు వనం సుధాకర్, సుకన్య, గోనె కుమారస్వామి, రమేశ్, హంసారెడ్డి, రమేశ్, సావిత్రి, కొమురమ్మ, కళావతి, జగదీశ్వర్, వెంకన్న పాల్గొన్నారు.

'సుమతీరెడ్డి'లో ఐడియాథాన్

ప్రతినిధులతో విద్యార్థులు

హసన్‌పర్తి, అక్టోబర్ 17 : అనంతసాగర్ సుమతీరెడ్డి మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో అటల్ ఇంక్యూబేషన్ సెంటర్ ఎలీప్ విహాన్ వారి సహకారంతో సస్టేనబల్ డెవలప్‌మెంట్ గోల్స్‌పై రెండు రోజుల ఐడియాథాన్ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజశ్రీరెడ్డి మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ జెడ్ ల్యాబ్స్ అండ్ టెక్నికల్ కన్సల్టెంట్ వ్యవస్థాకులు జహిరు ల్లా, కేరస్ ఇన్ఫో సిస్టమ్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ శ్రీనాథ్ భూ పాల్‌రావు హాజరై మాట్లాడా రు. విద్యార్థులు పర్యావరణ పరిరక్షణకు ఉపయోగపడే వ స్తువుల తయారీకి సంబంధించిన పరిశ్రమలు స్థా పించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ వినూత్న ఆలోచనలను ప్రజంటేషన్ రూపంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎలీ ప్ విహాన్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సునీత, ఇంటర్న్‌షిప్ చైర్మన్ టీ శృతి, ఏవో వేణుగోపాలస్వామి, మూల రాము పాల్గొన్నారు

ఆడియో క్యాసెట్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే 'అరూరి'

పర్వతగిరి, అక్టోబర్ 17 : పర్వతగిరి మండలానికి చెందిన గాయకుడు డెక్క అశోక్ స్వరపరిచి రూపొందించిన ఊరూరా.. అరూరి రమేశ్.. అనే ఆడియో క్యాసెట్‌ను ఎమ్మెల్యే అరూరి రమేశ్ ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఎమ్మెల్యే అరూరి రమేశ్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ఆడియో సాంగ్ వినూత్నంగా రూపొందించినట్లు డెక్క అశోక్ ఈ సందర్భంగా తెలిపారు. క్యాసెట్ ప్రొడ్యూసర్ చింతపట్ల మాల తీ సోమేశ్వర్‌రావు నేతృత్వంలో ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించగా, ఆడియో మ్యూజిక్‌ను విల్‌సన్ సమకూర్చారు. కోరస్ సౌజన్య, ఎడిటింగ్ సంతోష్, ఎక్సిక్యూషన్ దాసరి భాస్కర్ నిర్వహించారు. పర్వతగిరి ఎంపీటీసీ మాడుగుల రాజు, ఉపసర్పంచ్ రంగు జనార్దన్‌గౌడ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రంగు కుమార్‌గౌడ్ పాల్గొన్నారు.


ఆడియో క్యాసెట్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అరూరి రమేశ్